# శబాష్.. రాంప్రసాద్

## పేదింటి బిడ్డ విద్యకు శ్రీ విద్యానికేతన్ అధినేత ఆర్థిక సాయం..అభినందించిన మంత్రి



**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**

రెక్కాడితే కానీ డొక్కాడదు ఆ కుటుంబం పరిస్థితి.. అమ్మాయిలు పుట్టారని తండ్రి వారిని చిన్న తనంలోనే వదిలేయడంతో తల్లి కష్టాలను భరిస్తూ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకుని చదివించింది. పేదరికంతో కొట్టు మిట్టాడుతూ తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలని తపించింది. చదివే లక్ష్యంగా ఎంచుకుని ప్రస్తుత పరిస్థితితులలోని పోటీ ప్రపంచంలో నెగ్గి ఎంబీబీఎస్ ఎంట్రన్స్ (నీట్) లో సీట్ సాధించి శభాష్ అనిపించుకుంది. ఖమ్మం నగరం గోపాల పురానికి చెందిన విద్యార్థిని సూరారపు పూజిత సీట్ సాధించినప్పటికీ దాతల కోసం చూస్తున్న తరుణంలో తన ప్రతిభను, వారి పేదరికాన్ని గుర్తించి శ్రీ విద్యానికేతన్ స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి రాంప్రసాద్ గుర్తించారు. విద్యార్థినికి అవసరం అయ్యే మొదటి సంవత్సర చదువు ఖర్చుల కోసం అవసరమైన రూ. 1.20 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. చదువులో వెనుకడుగు వేయకుండా ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. అతి పేదరికంలో పుట్టి ఆర్థిక స్థితిగతులలో వెనుకబడి ఉన్నా తల్లిదండ్రుల కన్నీటి కష్టాలను దిగమింగుకొని వీదీదీూ సీటు సాధించడం గర్వకారణమని మంత్రి పువ్వాడ కొనియాడారు. మొత్తం 5సంవత్సరాలు విద్య పూర్తి అయ్యేందుకు అయ్యే ఖర్చులు ఎర్పటు చేస్తామని భరోసా కల్పించారు. వైద్యురాలు అయి తల్లి కల ను నెరవేర్చి ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థినికి సహాయం చేసేందుకు ముందు కొచ్చిన గొల్లపూడి రాంప్రసాద్ ను మంత్రి పువ్వాడ అభినందించారు. కార్యక్రమంలో గొల్లపూడి సతీష్, నాగభూషణం, మోహన్, నర్సింహ, అశోక్, రవి, గోపి, అలీ సాహెబ్, వెంకన్న, శివరామకృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం

## ఆయిల్ ఫామ్ రైతుల అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ తాతా మధు సూదన్



**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**



తెలంగాణ రైతులకు వెన్నుదన్నుగా ఉంటూ అనేక రకాల రైతు సంక్షేమ పథకాలతో అన్నదాతలకు ఆర్థిక స్వావలంభన కలిగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ రైతులకు కూడా అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ప్రధానంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం ఒక బృహత్తర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు, అవగాహన, మొక్కల పంపిణీ కార్యక్రమం సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ డెవలప్మెంట్, ఉద్యాన వన శాఖ సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గ ఆయిల్ ఫామ్ రైతాంగానికి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం, మొక్కల పంపిణీ కార్యక్రమంలో తాతా మధుసూదన్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటూ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు ఎరువులు విత్తనాలు అత్యధిక రాష్ట్ర బడ్జెట్ సహకారంతో రాయితులు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేవలం కేసీఆరే అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సత్తుపల్లి ప్రాంతాలలో అత్యధికంగా రైతులు ఆయిల్ సాగు పై దృష్టి సాదిస్తున్నారని, ప్రభుత్వ సహాయ సహకారాలతో రానున్న రోజుల్లో రైతులు అన్ని రకాలుగా ఫామాయిల్ సాగు ద్వారా అత్యధిక లాభాలు అర్జిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహకారాలు రైతంగానికి అందిస్తుందని తెలిపారు. అనంతరం రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను అందించారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర పామ్ ఆయిల్ ఫార్మ్ అభివృద్ధి కమిటీ సభ్యులు, వివిధ ఉద్యానవన ఉన్నతాధికారులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.









# రాష్ట్రంలో టీడీపీకి పూర్వ వైభవం



**చింతకాని, కెరటం న్యూస్**

రాష్ట్రంలో తెదేపా కి పూర్వం వైభవం రాబోతుందని ఆపార్టీ రాష్ట్ర వ్యహారాల మహిళా నేత మద్దిన్నీ సాయి తులసి పేర్కొన్నారు. మండల కేంద్ర మైన చింతకని ఆపార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా అద్వర్యం లోనే ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వం లో పరి పూర్ణ మైన అభివృద్ధి చేయడం జరిగిందని ఆమె అన్నారు తెలంగాణ రాష్ట్రంలో తెదేపా అభివృద్ధి కి పసుపు శ్రేణులు కదం తొక్కలని జిల్లా లో తిరుగులేని పార్టీ గా బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు అంతేకాకుండా సమాజమే దేవాలయము ప్రజలే దేవుళ్ళు గా ఆనాడు తెలుగు జాతి గౌరవన్నీ నిలిపిన ఎన్ టి ఆర్ ఆశీయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె కొనియాడారు ఈ నెల21 వ తేదీన సాయంత్రం ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ కి గ్రామ గ్రామన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రద ము చేయాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు నున్న తాజుద్దీన్, నాయకులు తెలుకుంట్ల శ్రీనివాసరావు,ఎటుకురి రవి,మల్లెల వెంకటేశ్వరరావు, పెంట్యాల రామారావు, సత్యనారాయణ, ప్రసాద్, పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ నిర్వాసితులు

**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

నాగపూర్ టు అమరావతి గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే అలైన్మెంట్ మార్చాలని భూ నిర్వాసిత రైతు జేఏసీ అఖిలపక్ష పార్టీలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. సోమవారం మినిస్టర్ క్యాంప్ కార్యాలయంలో అజయ్ కుమార్ ని కలిసారు. అజయ్ కుమార్ ను కలిసిన అఖిలపక్ష పార్టీ నాయకులు రైతులతో అలైన్మెంట్ మార్పు చేయాలని రైతుల డిమాండ్ న్యాయమైందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అలైన్మెంట్ మార్క్ కోసం కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసిత జేఏసీ కన్వీనర్ తక్కలపాటి భద్రయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా నాయకులు కొండపర్తి గోవిందరావు, సిపిఐ ఎంఎల్(ప్రజాపంథా) నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ మీరా సాహెబ్ వేములపల్లి సుధీర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, మందనపు రవీందర్ వజ్జా రాధాకృష్ణ, సతీష్, శ్రీధర్, బొజ్జల వెంకటయ్య, పాల్గొన్నారు.

